ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట



## కుర్తివాడ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం




**ప్రజాపక్షం/పాపన్నపేట:** మండల పరిధిలోని కుర్తివాడలో ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవంలో చిన్నారి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేసిన తీరు అందరినీ ఆకట్టుకుంది. మంగళవారం సాయంత్రం గ్రామంలో బతుకమ్మ, బోనాలతో ప్రదర్శన నిర్వహించారు. ఆడి పాడి తల్లిదండ్రులకు, అతిథులకు, గ్రామస్తులకు కనువిందు చేశారు. ముఖ్య అతిథిగామండల విద్యాధికారి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ, సర్కారు బడుల్లో నాణ్యమైన విద్య అందుతుందని, నిష్ణాతులైన ఉపాధ్యాయుల చేత బోధన జరుగుతుందన్నారు. కుర్తివాడ మంచి మేధావులు ఉన్న గ్రామం అన్నారు. విద్యార్థులు చక్కని ప్రదర్శన కనబరిచారని అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేఘ్యా నాయక్ ఆధ్వర్యంలో అతిథులకు సన్మానం చేశారు.పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రావు, నవీన్, పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పాఠశాల సిబ్బంది జనార్ధన్, శ్రీనివాస్, మల్లేశం, లావణ్య, స్వప్న ఉన్నారు.

### ప్రభుత్వ పాఠశాలలు
## మరింత బలోపేతం కావాలి



కలెక్టర్ క్రాంతి వల్లూరు

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా కంది మండల పరిషత్ బాలికల ప్రాథమిక పాఠశాలలో కొత్తగా నిర్మించిన అదనపు గదులను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పరిశీలించారు. కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతం కావాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన ఉచిత విద్య అందుబాటులో ఉందన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచుకోవాలని వారికి ఏకరూప దుస్తులు ,పుస్తకాలు అందుబాటులో ఉండాలన్నారు. ఆర్డీఓ రవీందర్‌రెడ్డి ,పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యాశాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలులో విఫలం

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల విషయంలో విఫలం అయ్యాయని సీపీఐ మండల కార్యదర్శి కావటి యాదగిరి విమర్శించారు. బుధవారం మండల కేంద్రంలో సీపీఐ పార్టీ మహాసభ బిర్రు నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా యాదగిరిమాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచి సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం రఘునాథపల్లి గ్రామశాఖ కార్యదర్శిగా సురుగు రమేష్‌ను ఎన్నుకోగా సహాయ కార్యదర్శిగా బిర్రు నాగేశ్వరరావును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఐలయ్య, రాములు, గాలయ్య, వెంకటయ్య, బుచ్చయ్య, మల్లయ్య, సంతోష్, నాగరాజు, రమేష్, ఐలయ్య, లక్ష్మణ్, రామనర్సు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.


### భూభారతి చట్టంపై ప్రతి ఒక్కరికీ అవగాహన
## ప్రజలకు భరోసా




సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి

**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి:** భూ భారతితో రైతుల భూ సమస్యలను సత్వరమే పరిష్కారం లభిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ఆర్‌ఓఆర్2025 చట్టంతో ఎంతోమంది రైతులకు మేలు చేకూరనుందని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి పేర్కొన్నారు. రూరల్ మండలం రాఘవపూర్‌లోని రైతు వేదికలో అవగాహన సదస్సును జిల్లా అదనపు కలెక్టర్ హమీద్‌తో కలిసి నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలు కలిగిన రైతులు చట్టం అమల్లోకి వచ్చిన ఏడాది కాలంలోపు భూ భారతి పోర్టర్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం సరైందని కాదని భావిస్తే కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై అభ్యంతరం ఉంటే ల్యాండ్ ట్రిబ్యునల్ కు అప్పీల్ చేసుకోవచ్చనిఅన్నారు. మనిషికి ఆధార్ లాగే ప్రతి రైతుకు భూధార్ కార్డు ఇవ్వడంతో పాటు రైతుకు సంబంధించిన వ్యవసాయ భూమికి నక్ష రూపంలో పట్టాదార్ పాస్‌పుస్తకం జారీ చేయనున్నట్లు తెలిపారు. రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ సదానందం,జడ్పీసిఈఓరమేష్,సిద్దిపేట రూరల్ మండల తహశీల్దార్ వెంకటేశ్ ఉన్నారు.

## లబ్ధిదారుల ఎంపిక తర్వాతే యూనిట్లు



హనుమకొండ కలెక్టర్ పి. ప్రావీణ్య

**ప్రజాపక్షం/హనుమకొండ:** రాజీవ్ యువ వికాసం పథకంలో లబ్ధిదారుల ఎంపిక తర్వాతనే యూనిట్ల కు ప్రభుత్వం నుండి వచ్చే రాయితీని బ్యాంకు ద్వారా మంజూరు అయ్యేవిధంగా అధికారులు బ్యాంకర్లు చర్యలు చేపట్టాలని హనుమ కొండ జిల్లా పి. ప్రావీణ్య అన్నారు. కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ శాఖల అధికారులతో రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించిన వివిధ అంశాలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో బిసి, ఎస్సీ, ట్రైబల్, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా దాదాపు 63 కోట్ల రూపాయలను ఈ పథకం ద్వారా జిల్లాలోని వివిధ యూనిట్లను నెలకొల్పేందుకు లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. లబ్ధిదారుల ఎంపిక జాబితాను ఎంపిడీవోలు అందజేసేటప్పుడే బ్యాంకు ఖాతాలను కూడా జత చేసి అందించాలన్నారు. మండల స్థాయి ఎంపిక కమిటీ మే 10నాటికి లబ్ధిదారులు ఎంపిక జాబితా ను సమర్పించాలన్నారు. మండల స్థాయిలో ఐదు రోజుల్లో సమన్వయ సమావేశాన్ని నిర్వహించుకోవాల న్నారు. రాజీవ్ యువ వికాసం పథకంలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలని సూచించారు.లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపిక తర్వాత వారు ఎంచుకున్న యూనిట్లకు సంబంధించిన అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ పథకంపై ఆయా మండలాల పరిధిలోని ఎంపీడీవోలతో బ్యాంకర్లు సమావేశం కావాలన్నారు.జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, బీసీ వెల్ఫేర్ డీడీ రామ్ రెడ్డి, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ మురళీధర్ రెడ్డి, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి ప్రేమకళ, జిల్లా లోని పలువురు బ్యాంకర్లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు బాలికలు మృతి





మరో ఇద్దరి పరిస్థితి విషమం
వరంగల్ ఎంజిఎంకు తరలింపు

**ప్రజాపక్షం/కొత్తగూడ:** ట్రాలీ ఆటోద్విచక్ర వాహనం : కొన్న సంఘటనలో ఇద్దరు బాలికలు అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరు వ్యక్తులు తీవ్రగాయాలై విషమ పరిస్థితిలో చికిత్స పొందుతున్నారు. బుధవారం రాత్రి కొత్తగూడ మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన జంగా మౌనిక, జంగా నవ్య అక్కడికక్కడే మృతి చెందారు.పోగుళ్ళపల్లి గ్రామానికి చెందిన గువ్వ ప్రేమేష్, జూల కార్తీక్ ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజిఎంకు తరలించారు. మృతులు మేనమామ యాకసాయిలు పెళ్ళిరోజు సందర్భంగా కేక్ తెద్దామని ద్విచక్రవాహనంపై కొత్తగూడకు వెళుతున్న క్రమంలో ప్రగడపల్లి క్రాస్ రోడ్డువద్ద ట్రాలీ ఆటో ద్విచక్రవాహనాన్ని ఢీ కొంది. ఈ ప్రమాదం జరిగింది. ప్రేమేష్ పదవ తరగతి పరీక్షలు రాశాడు. జూల కార్తీక్ ఇంటర్ పాసయ్యాడు. వీరి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజిఎంకు తరలించారు.

## విద్యార్థులకు సన్మానం



**ప్రజాపక్షం/చిట్యాల:** చిట్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీదేవి ఉపాధ్యాయ బృందం కలిసి శాలువలతో సత్కరించి అభినందించారు. కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీదేవి మాట్లాడుతూ చిట్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లాలో ఫస్ట్, సెకండ్ ర్యాంకులతో టాపర్లుగా నిలిచారు. చాలామంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలతో నిలిచారు. ఇప్పటికైనా ప్రభుత్వ కాలేజీ పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు, అధికారులు, పలు రాజకీయ పార్టీల నాయకులు అందరూ స్పందించి కాలేజీలో మంచి వసతులు కల్పిస్తే నాణ్యత తో కూడిన మెరుగైన విద్యను అందిస్తామని తల్లిదండ్రులు పిల్లల పట్ల బాధ్యతగా చిట్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు పంపించాలని నాలుగు మండలాల ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలంలోని ఎర్రబెల్లి గ్రామంలో గ్రామశాఖఅధ్యక్షుడు ముద్దసాని వరుణ్ ఆద్వర్యంలో తాల్లపెల్లి శంకరయ్య,గంగారపు విమల,నాగవెల్లి రజిత లకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలమేరకు అనారోగ్యంతో చికిత్స పొంది ఆర్ధిక ఇబ్బందులకు గురైన ముగ్గురికి సిఎంఆర్ఎఫ్ చెక్కులు దస్తరి కిశోర్,కాలేరు శ్రావణ్,సింగారపు రాజు చెక్కుల పంపిణీ చేశారు .ఇదేగ్రామానికి చెందిన తాల్లపెల్లి ఐలయ్య ఇటీవలే మృతిచెందగా విషయం తెలుసుకొన్న పెద్ది వెంకట్నారాయణగౌడ్ ఆదేశాల మేరకు తాల్లపెల్లి ఐలయ్య కుటుంబసభ్యులకు బియ్యం వితరణచేడం జరిగింది.

## స్పోర్ట్స్ టీషర్ట్స్ పంపిణీ

**ప్రజాపక్షం/జఫర్గడ్:** మండలంలోని కూనూరు పాఠశాలలో చదువుతున్న 6, 7వ తరగతి విద్యార్థులకు గంటా రవీందర్ బుధవారం స్పోర్ట్స్ టీ షర్ట్స్ అందజేశారు.సోషల్ వర్కర్ డాక్టర్ రాజిరెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని విద్యార్థులందరు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకోవాలని సూచించారు. ప్రభుత్వం కూడా ఈ విద్యార్థులకు ఉన్నత చదువులలో, ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఎండీ పర్వాజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చదువుపై ప్రత్యేక దృష్టి

**ప్రజాపక్షం/కమలాపూర్:** ప్రతి విద్యార్థి బాల్యం నుంచే చదువు పై ప్రత్యేక దృష్టి పెట్టేలా ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు తగు సూచనలు, సలహాలు అందజేయాలని కమలాపూర్ సిఐ హరి కృష్ణ అన్నారు. కమలాపూర్ మండల కేంద్రంలోని హైటెక్ ఇంటర్నేషనల్ పాఠశాలలో 13వ వార్షికోత్సవ వేడుకలు పాఠశాల ప్రిన్సిపల్ బత్తిని రాము ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన సిఐ హరికృష్ణ మాట్లాడుతూ... దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులకు సత్ప్రవర్తన, జ్ఞానం అందించినప్పుడే భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాన్ని పొందగలుగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైటెక్ ఇంటర్నేషనల్ పాఠశాల కరస్పాండెంట్ బత్తిని శ్రీధర్, డైరెక్టర్లు బత్తిని మధు, కిషోర్, అనిల్, పాఠశాల ఇంచార్జీ దివ్య, టీచర్స్ ప్రవళిక, పద్మ, ఐశ్వర్య, రాధిక, సుప్రజ పాల్గొన్నారు.

## ఆటో పల్టీ..మహిళ మృతి

**ప్రజాపక్షం/నేలకొండపల్లి:** ఆటో పల్టీ కొట్టిన ఘటనలో ఓ మహిళ కూలీ మృతి చెందింది. స్థానికుల కథనం ప్రకారం.. నేలకొండపల్లి మండలం శంకరగిరితండాకు చెందిన వ్యవసాయ కూలీలు ముదిగొండ మండలం మాధాపురంలో మిర్చి తోట వేరేందుకు కూలీలు వెళ్తున్నారు. బుధవారం ఆటోలో కూలీలు వెళ్లి ఇంటికి తిరిగి వస్తున్న సమయంలో ఆటో పల్టీ కొట్టింది. మాధవి (25) అనే మహిళ తీవ్రంగా గాయపడటంతో స్థానిక ప్రభుత్వ హస్పిటల్ లో ప్రధమ చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూమృతి చెందింది. అదే విధంగా ఆటోలో ప్రయాణిస్తున్న మరికొంతమంది కూలీలకు స్వల్ప గాయాలయ్యాయి.

# క్రీడా రంగంలో యువత ముందుండాలి

**ప్రజాపక్షం/గూడూరు:** క్రీడారంగంలో యువత ముందుండాలని ఏపూర్ రవీందర్ రెడ్డి సోసైటి చైర్మన్ చల్ల లింగారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి మాజి ఎంపిపి చిల్పూరి వెంకన్న గణపురం అంజయ్య అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో మాజీ ఎంపిపి గూడూరు సర్పంచ్ నూనవత్ రమేష్ నాయక్ కుమారుడు ధన్ రాజ్ స్మారక జిల్లా స్థాయి కార్క్ బాల్ క్రికెట్ పోటీల ప్రారంభ కార్యక్రమం రమేష్ నాయక్ అధ్యక్షతన జరగగా ఈకార్యక్రమంలో వారు పాల్గోన్ని మాట్లాడుతూ క్రీగారంగంలో యువత ముందుండి గ్రామస్థాయి మండల స్థాయి జిల్లా స్థాయి రాష్ట్ర రాష్ట్ర స్థాయి నుండి దేశవాళి క్రికెట్ ఆడే విధంగా ఎదగాలని అన్నారు. నేటి సమాజంలో క్రీడలు ఎంతో ప్రాముఖ్యత సంతరించకుంటున్నాయని దేశాన్ని ఐక్యంగా ఉంచేందుకు క్రీడలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయని యువకులు చెడు మార్గంలో ప్రయాణించకుండా సరైన మార్గంలో ప్రయాణించడానికీ దోహదపడుతున్నాయని అన్నారు.ప్రతిభను వెలికి తీసి సంకల్పంతో ధనరాజును స్మరించుకుంటూ అతని స్మారకంగా గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు క్రీడాకారులను వెలికి తీయుటకు ఈప్రయత్నం జరుగుతుందని ఈసందర్భంగా రమేష్ నాయక్ ను వారు అభినందించారు.ఈ పోటిలు మొదటి బహుమతి 30 వేల 116 తో పాటు ట్రోఫి అందజేయడం జరుగుతుందని అదేవిధంగా 10116 ట్రోఫి ఇవ్వడం జరుగుతుందని అన్నారు.బాగా ఈ క్రీడలు గూడూరు ఎమ్మార్వో ఆఫీస్ వెనుక మైదానంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వేం శ్రీనువాస్రెడ్డి ఎండి యాకబ్ పాష రాసమల్ల వెంకటేశ్వర్లు మండల మల్లేష్ కంకటి ఉపలయ్య కన్నబోయిన వెంకన్న ఐలబోయిన సమ్మక్క వెంకన్న లక్ష్మణ్నాయక్ నూనవత్ స్వామి సారయ్య శివ ఉపెందర్ ఎండి రహిం తదితరులు పాల్గోన్నారు.

## 29న మానుకోటలో రాజ్యాంగ రక్షణ సభ

**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** ఈనెల 29న మానుకోట విఆర్ఎన్ గార్డెన్స్లో రాజ్యాంగ రక్షణ సభ ఏర్పటుచేసినట్లు తెలంగాణ ఉద్యమనేత డాక్టర్ డోలి సత్యనారాయణ, మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ తెలిపారు. ఉదయం 10గంటలకు జరిగే ఈ సభలో నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. అలాగే ప్రభుత్వం విప్ జాటోత్ రాంచంద్రునాయక్, మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాంనాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్, ఎమ్మెల్యే తక్కెళ్ళపల్లి రవీందర్రావు, ప్రజాకవి జయరాజ్, టిజిఓ నేత హరికోట్ల రవి, ప్రజా, కులసంఘాల నాయకులు, వివిధ పార్టీల ప్రతినిధులు హాజరవుతారని వారు తెలిపారు. ఈ మేరకు నలంద డిగ్రీ కళాశాలలో తెలంగాణ ఉద్యమకారులు, ప్రజా, కుల సంఘాల ఆధ్వర్యంలో సభను జయప్రదం చేయాలని కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సభకు ప్రజలు, ప్రజాస్వామికవాదులు, ప్రతిఒక్కరూ హాజరై రాజ్యాంగం విశిష్టతను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ జాతీయ కార్యదర్శి గుగ్గిళ్ళ పీరయ్యమాదిగ, టిఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు కొంద్ర ఎల్లయ్య, మాలమహానాడు జాతీయకార్యదర్శి అశోద భాస్కర్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రాంమూర్తి, మాలమహానాడు జిల్లా అధ్యక్షులు చిట్టిమళ్ళ మహేష్, ఎనమాల రాకేష్,రాష్ట్ర నాయకులు దార కుమార్, బెజ్జం ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా కేంద్రాలపై విస్తృత దాడులు..

**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** నాటుసారా కేంద్రాలపై ఎక్సైజ్ అధికారులు విస్తృత దాడులు నిర్వహించారు. సారాయి నిర్మూలన కార్యక్రమంలో బాగంగా బుధవారం మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని డోర్నకల్ మండలంలోని దాడులు నిర్వహించారు. మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్, వరంగల్ ఎన్ఫోర్స్మెంట్, డిటిఎఫ్ మహబూబాబాద్, డోర్నకల్ పోలీస్ టీంలు సంయుక్తంగా ఈ దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 4గురిపై కేసు నమోదు చేసి, 13లీటర్ల సారాయి స్వాధీనం చేసుకున్నారు. అలాగే 650లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా నలుగురు వ్యక్తులపై కేసులు నమోదుచేశారు. మాలోతు



ఉమాశంకర్, మాలోతు కుమారి, భూక్య తిత్రి, బానోతు భారతిలపై కేసు నమోదు చేశారు.దాడుల్లో ఎక్సైజ్ సిఐలు జి. చిరంజీవి, సిహెచ్ నాగేశ్వర్రావు, డోర్నకల్ సిఐ వంశబుధర్, ఎక్సైజ్ ఎస్ఐలు జి.చంద్రశేఖర్, అశోక్, ఆర్ కిరీటి, హెచ్సిలు శ్రీనివాస్, కానిస్టేబుల్స్ రాజు, వెంకటరమణ, శేఖర్, ఇబ్రహీం, భవాని పాల్గొన్నారు.

## వికలాంగులకు ఇచ్చిన హామీ ఏమైంది?

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** వికలాంగులకు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీని నిలబెట్టుకోవాలని విహెచ్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి మంచోడు చంద్రమౌళి మహాజన్ డిమాండ్ చేశారు.బుధవారంగోవిందరావుపేట మండల కేంద్రంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి గ్రామ కార్యదర్శి గుగ్గిళ్ళ ప్రశాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్రామ కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా విహెచ్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి మంచోజు చంద్రమౌళి మహాజన్ హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో వికలాంగులకు రూ.8వేల పెన్షన్ ఇస్తామని, ఇతరత్రా సంక్షేమ పథకాలన్ని ఖచ్చితంగా అమలు చేస్తామని ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. ములుగు జిల్లాలో వికలాంగుల హక్కుల పోరాట సమితి ములుగు జిల్లా అధ్యక్షులు బానోత్ భద్రయ్య నాయక్ అధ్యక్షతన వికలాంగుల హక్కుల చైతన్య సభలు నిర్వహిస్తున్నామని అందులో పెన్షన్ పెంపు డిమాండ్లను సాధించుకోవడం కోసం పోరాటం చేయాలన్నారు. విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు బానోత్ భద్రయ్య నాయక్, జిల్లా కార్యదర్శి సామ అప్పిరెడ్డి, ఎంఆర్పిఎస్ గోవిందరావుపేట మండలాధ్యక్షులు ఎనగందుల మొగిలి, ఇరుసవడ్ల రజిత, నర్రా శివప్రసాద్, సింగారపు కృష్ణం రాజు, కందుల ప్రేమలతారెడ్డి, నరాల సమ్మిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఇన్చార్జీ తహసీల్దార్ తీరుపై నిరసన

**ప్రజాపక్షం / నల్లబెల్లి :** మూడు రోజుల క్రితం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల తహసిల్దార్ సెలవుపై వెల్లడంతో ఇంచార్జీ తహసిల్దార్ దుగ్గొండి తహసిల్దార్ బాధ్యతలు తీసుకోని కార్యాలయంలో పనులు జరుగకపోవడంతో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం నిరసన చేపట్టారు. ఎబిఎస్ఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ ,దళిత విద్యావంతుల జిల్లా కార్యదర్శి బట్టు



సాంబయ మాట్లాడుతూ నల్లబెల్లి తహసిల్థార్ ఎం.క్రిష్ణ వ్యక్తిగత పనులపై సెలవు పెట్టి వెళ్లడంతో దుగ్గొండి తహసిల్థార్ రవిచంద్రరెడ్డికి జిల్లా అధికారులు బాద్యతలు అప్పగించారు. కానీ విధ్యార్థులకు కావలిసిన సర్టీపికెట్స్ ,రైతులు భూమి రిజిష్ట్రేషన్ కోసం స్లాట్ బుక్ చేసుకుంటే టోకెన్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడవలసి వస్తుందన్నారు . స్థానికంగా అందుబాటులో డిప్యూటి తహసిల్థార్ ఉండగా పక్క మండలానికి చెందిన తహసిల్థార్కు ఇంచార్జీ ఇవ్వడంలో అంతర్యమేమిటని వారు అరోపించారు . తహసిల్థార్ అందుబాటులో లేకపోవడంతో కులం , నివాసం సర్టీపికెట్స్ అందడం లేదని, ఎవ్వరికి చెప్పుకోవాలో తెలియడం లేదని నరేష్ వాపోయారు.ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి ఇంచార్జీ తహసిల్థార్ తీరుపై చర్యలు తీసుకుని అందుబాటులో ఉండే అధికారులకు బాధ్యతలు అప్పగించాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో విధ్యార్థులు ,రైతులు పాల్గోన్నారు .

## విరిగిపోయిన మామిడి చెట్లు..

**ప్రజాపక్షం / వేలేరు :** అకాలవర్షంతో రైతన్నలు బెంబేలెత్తున్నారు చేతికాడికి అందిన ధాన్యం నోటికాడికి చేరడంలేదనే ఆవేధనలో రైతన్నలు ఆవేధన చెందుతున్న సంఘటనలు కోకొల్లలు ఉండగా వేలేరు మండలంలోని గుండ్లసాగర్ మల్లికుదుర్ల గ్రామాలలో పల్లె సురేందర్రెడ్డి,పల్లె జీవన్రెడ్డి,గాదె జైపాల్రెడ్డి,గాదె రాంచంద్రారెడ్డి,గాదె రాజసుధాకర్రెడ్డి,గాదె హరీష్రెడ్డి,బట్టు అంజయ్యలకు సంబందించిన మామిడి తోటలను ఉద్యావన శాఖ అధికారి సుష్మిత బుధవారం సందర్శించి వివరాలు తెలుసుకున్నారు.ఈసందర్భంగా రైతన్నలు మాట్లాడుతూ వరుణుడు రైతన్నలపైనే ఆగ్రహం వ్యక్తం చేయగా తమకు సంబందించిన పదుల సంఖ్యలలోని ఎకరాల మామిడితోట అకాలవర్షానికి మామిడికాయలు రాలిపోవడమేకాకుండా చెట్లు సైతం విరిగిపోడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని కోరుతున్నారు.

## ఖబడ్దార్ ఉగ్రవాదుల్లారా..

**ప్రజాపక్షం/గూడూరు:** జమ్మూ కాశ్మీర్ పహాల్గంలో భారత పర్యాటకులపై ముష్కరుల దాడిని ఖండిస్తూ ఖబర్ధార్ ఉగ్రవాదుల్లారా భారత్ సత్తా ఏంటో చూపిస్తామని మహబూబాబాద్ జిల్లా బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి రాంబాబు నాయక్ హెచ్చరించారు.బుధవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలో ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్లోని అనంత నాగ జిల్లా పహల్గంలో ఉగ్రవాదులు పర్యాటకులపై విపక్షణారహితంగా కాల్పులు జరిపారని ఈకాల్పులో 26 మందికి పైగాదుర్మరణం పాలయ్యారని ఎంతో మంది ఆమాయక పర్యాటకులు గాయపడ్డారని దీనికీ తప్పకుండా ప్రతీకారం తీర్చుకుంటామని ఆయన హెచ్చరించారు.ఉగ్రవాదుల దుశ్చర్యతో ఒక్కసారిగా భయాందోళనలు నెలకోన్నాయని పేర్కోన్నారు. పహల్గాంలోని బైసరన్ వ్యాలీ ఎగువ పాంత్రంలోని ఒక పర్యాటక రిసార్టు వద్ద ఈ దాడి జరిగిందనీ ఈ ప్రాంతంలో పర్యాటకులకు లక్ష్యంగా చేసుకోని ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు.సైనిక తరహా దుస్తుల్లో వచ్చిన దుండగులు ఈ దాడికి తెగించారని పర్యాటకులను లక్ష్యంగా చేసుకోని పక్కా ప్రణాళికతోనే ఈ దాడికి పాల్పడ్డారని రాంబాబు నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రవాద కుక్కలను ఏరివేస్తామని దీని వెనుక పాకిస్తాన్ ప్రమేయం ఉందని ఆయన ఘాటుగా విమర్శించారు. భారత్ శాంతిని కాంక్షిస్తుంటే పాకిస్తాన్ మాత్రం ఉగ్రవాదులను ప్రేరేపించి శాంతికి భంగం వాటిల్లెల విచ్చర్ల పాల్పడుతుందని శ్రీవర్ధన్ రెడ్డి అన్నారు.ఉగ్రవాదులను పక్క ఎరివేస్తామని కేంద్రం చూస్తూ ఊరుకోదని కేంద్ర హూం మంత్రి అమిత్ షా నేర్పుతామని హెచ్చరించారు.యావత్ భారతావని ఈదుశ్చర్యను రాజకీయాలకు అతీతంగా ఖండించాలని రాంబాబు నాయక్ పిలుపు నిచ్చారు.

## స్పోర్ట్స్ సమ్మర్ కోచింగ్

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** బల్దియా ఆధ్వర్యంలో ఇండోర్ స్టేడియంలో వార్షిక స్పోర్ట్స్ సమ్మర్ కోచింగ్ క్యాంపు 2025 మే 1 నుంచి 31 వరకు వివిధ క్రీడాంశాల్లో శిక్షణ ఇస్తున్నట్లు బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. బల్దియా ఇండోర్ స్టేడియంలో మే 1 నుంచి 31 వరకు బ్యాడ్మింటన్, జూడో, క్యారమ్స్, చెస్,టెన్నిస్, యోగలో పిల్లలకు ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం 4 నుంచి 10వ తరగతి చదువుతున్న అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు ఫారంతోపాటు ఆధార్ కార్డు జిరాక్స్ కాపి జతచేసి ఈనెల 28 లోపు జీడబ్ల్యూఎంసీ ఇండోర్ స్టేడియంలో అందచేయాలని, క్యాంపు ముగిసిన అనంతరం విజేతలందరికీ మెడల్స్, సర్టిఫికెట్లు అందచేస్తామన్నారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం సంప్రదించాలన్నారు.

## మేడేను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/ నర్సంపేట :** మే 1న జరిగే మేడేను కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని బిఆర్టియూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు పిలుపునిచ్చారు. నర్సంపేట పట్టణంలోని వ్యవసాయ గ్రేన్ మార్కెట్లో మేడేను జయప్రదం చేయాలని మార్కెట్ యార్డులో హమాలీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీ నారాయణ అధ్యక్షతన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మిక హక్కుల కోసం ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేసి, అమరులైన వారిని స్మరించుకుంటూ మేడే వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలన్నారు.ఈకార్యక్రమంలో దడువాయి యూనియన్ జిల్లా అధ్యక్షుడు పెరమాండ రవి, హమాలీ యూనియన్ డివిజన్ అధ్యక్షుడు బొల్లం ప్రసాద్, మార్కెట్ నాయకులు మూట పెద్ద మనుషులు అన్నం రాజు, కడారి అనిల్, కుమారస్వామి, రాములు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకాలు జ్ఞాన సాగర భాండాగారాలు

**ప్రజాపక్షం/నెక్కొండ:** ప్రపంచ పుస్తక దినోత్సవం పురస్కరించుమని వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో స్థానిక కవులు రచయితలు రాపాక శ్రీనివాస్, మందుల పరమాత్మ లు వేరువేరుగా మాట్లాడుచూ, జ్ఞానం, అనుభవం, ఒక తారం నుండి మరో తరానికి అందించే ఏకైక సాధనమే పుస్తకమని వారు అన్నారు. వారు కవి భాషలో మాట్లాడుతూ, అక్షర ముక్కల్ని అందంగా దాచుకున్న ప్రియా నేస్తం మస్తిష్కానికి నుంచి మనసుకు అల్లుకున్న అక్షరాల పద లత బృందం రాత గాడి రాతలను భావితరాలకు అందించిన అక్షరనిధి, విజ్ఞానాన్ని వినయంగా నింపుకొని, విశ్వమంతా విస్తరించిన ఆకాశం పుస్తకమని వారు గుర్తు చేశారు. అక్షర ముత్యాలు అపురూపంగా దాచుకున్న నేలపైన రత్న



గర్భం సమస్తాన్ని జ్ఞానాన్ని నింపుకున్న విశ్వంలో ప్రవాహ జ్ఞాన సాగరం ప్రాచీనం నుండి ఆధునికం వరకు కాలపు మైలురాళ్ళ చరిత్రకు నిదర్శనం శాస్త్రన్ని సాంకేతికతను ముడి వేసి విజ్ఞాన సర్వస్వాన్ని అందించే ప్రయోగం పుస్తకం. గ్రంథమే విశ్వమంతా వ్యాపించి అజ్ఞానపు మూఢత్వము తొలగించే మస్తిష్కపు మట్టిలో పుష్పించే ప్రపంచమంతా వ్యాపించిన వట వృక్షం పుస్తకముని వారు పుస్తకాలను కొనియాడారు. కాగితపు పొలములో అక్షరాలను పండించిన క్షేత్రం పదం వాక్యంలో పరవశించి ప్రవహించే నాగరికత పరిమళాల నదీ ప్రవాహమని, ప్రపంచాన్ని కన్నులతో చూడకున్నా అరచేతిలోనే దర్శింప చేసే దర్పణం పుస్తకమని ఒంటరితనాన్ని దూరం చేసే ఎల్లప్పుడూ తోడు నిలిచే ఆత్మబంధువు పుస్తకమణి దగ్గరగా ఉండే ప్రియ నేస్తం, ఎల్లప్పుడూ తోడు ఉండే బంధం కూడా పుస్తకేమి అని నా ప్రియ మస్తిష్కపు వికాసం సమస్త లోకాలకు జ్ఞాన అమృత భాండం పుస్తకమణి వారు పుస్తకాలను కొనియాడారు.

## క్యూఆర్ కోడ్ స్కానర్ ఉండగా క్యూ లైన్ ఎందుకు దండగ

**ప్రజాపక్షం/నెక్కొండ:** సహజంగా రైల్వే స్టేషన్లో టికెట్ తీసుకోవాలంటే ప్రయాణికులు క్యూ లైన్ లో నిలబడి నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటారు. దీనికి తోడు చిల్లర ఉండదు, రైలు వస్తుందేమో అన్న భయం ఎక్కువ టికెట్ తీసుకుని ఏ ప్లాట్ఫారం వెల్లాలో అది ఒక సమస్య, అలాగే లగేజ్ ఉంటుంది. ఇన్ని సమస్యలను తట్టుకోవాలంటే టికెట్ ఈజీగా తీసుకోవాలనే ఆలోచన ప్రతి ప్రయాణికుడికి ఉంటుంది. అందు కొసం రైల్వే శాఖ వినూత్నంగా ప్రతి రైల్వే స్టేషన్లో క్యూఆర్ కోడ్ స్కానర్ ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా వరంగల్ జిల్లా నెక్కొండ రైల్వే స్టేషన్ లో క్యూ వద్దు క్యూఆర్ కోడ్ ముద్దు అనే శీర్షిక బుకింగ్ కౌంటర్ దగ్గర్ లో స్టిక్కర్లు అంటించారు. ప్రస్తుతం షాపింగ్ మాల్స్, సినిమా థియేటర్లు, హోటల్లు, బట్టల షాపులలో, అన్ని సెంటర్లలో ప్రయాణికుడు ఫోన్ పే, గూగుల్ పే, ను వినియోగించు కుంటున్నాడు. దీనికి తోడు భారత ప్రధాని నరేంద్ర మోడీ నరేంద్ర మోడీ డిజిటల్ రంగాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసం తనవంతు కృషి చేస్తున్నారు. ఏది ఏమైతేనేమి ప్రయాణికుడు ఇంటి వద్ద నుండి బయలుదేరి ముందే స్కాన్ చేసి టికెట్ తీసుకొని నేరుగా ప్లాట్ఫామ్ వద్దకు వచ్చి ట్రైన్ ఎక్కే సులభమైన మార్గాన్ని రైల్వే శాఖ ఏర్పాటు చేయడంతో పలు వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## విద్యుత్ షాక్ తో బాలుడు మృతి

**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గేట్పల్లిలో విద్యుత్ షాక్ తో బాలుడు మృతి చెందినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. వేసవి సెలవులకై అమ్మమ్మ బాదావత్తు గోజి ఇంటికి గీసుకొండ మండలం విశ్వనాథపురం గ్రామానికి చెందిన భూక్య శివశంకర్ 8 సంవత్సరాలు వచ్చాడు. రోజు ఆడుకునే మాదిరి ఆడుకుంటూ ఇంటి మెట్లు ఎక్కె క్రమంలో ఇనుప తీగలు పట్టుకొగ తీగలకు కరెంటు తగిలి విద్యుత్ ప్రసార అవడంతో బాలుడు మృతి చెందినట్లు మృతుడి తండ్రి విశ్వనాథ పురానికి చెందిన ముఖ్య నరేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నామని ఎస్ఐ మహేందర్ తెలిపారు.

## దళారులను నమ్మొద్దు

**ప్రజాపక్షం/గణపురం:** రైతులెవరూ దళారులను నమ్మి మోసపోవద్దని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రైతులకు సూచించారు. బుధవారం సాయంత్రం భూపాలపల్లి నియోజకవర్గంలోని గణపురం మండల కేంద్రంతో పాటు రవినగర్ (జంగుపల్లి), గొల్లపల్లి గ్రామాలల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే సత్తన్న మాట్లాడుతూ రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకే వరి ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా జాగ్రత్తపడాలని రైతులకు సూచించారు. ధాన్యం తీసుకురాబోతున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే అక్కడున్న వివిధ శాఖల అధికారులకు ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేలా అధికారులు ప్రతిరోజూ పర్యవేక్షణ చేయాలని తెలిపారు. అదే విధంగా, గత ప్రభుత్వంలో దళితులకు మూడెకరాల భూమి, దళితుడిని సీఎం చేస్తానని, ఇంటికో ఉద్యోగం ఇస్తానని ఇలాంటి అనేక హామీలను ఇచ్చి పదేళ్లు ప్రజలను మోసం చేసిందని ఎద్దేవా చేశారు. ఇంతకీ ఇరవై ఐదేళ్ల ఉత్సవాలు టీఆర్ఎస్ పార్టీకా? తెలంగాణ పదాన్ని తీసేసిన బీఆర్ఎస్ పార్టీకా? అని ఎమ్మెల్యే సూటిగా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నేతలు, వివిధ శాఖల అధికారులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గురుకుల డిగ్రీ ప్రవేశాలకు నోటిఫికేషన్



**ప్రజాపక్షం/తొర్రూరు :** మండలంలోని నాంచారిమడూరు గ్రామంలోని నవోదయ స్కూల్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల (పురుషులు) డిగ్రీ కళాశాలల్లో 2025–2026 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎ.హరిప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కాకతీయ విశ్వ విద్యాలయానికి అనుబంధంగా కొనసాగుతున్న ఈ కళాశాలల్లో ప్రథమ సంవత్సరం డిగ్రీ కోర్సుల్లో ప్రవేశం కోసం ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసిన విద్యార్థులు అర్హులని, డిగ్రీ కోర్సులు పూర్తిగా ఆంగ్ల మాధ్యమంలో నేర్పబడుతాయని తెలిపారు. బీఎస్సీ, బీజెడ్సీ, బీజెడ్జీ, ఎంపీజీ, ఎమ్మెస్సీ ఎస్, బీటీబీ,సీసీ, ఎంబీజెడ్ సీ, బీకాం కంప్యూటర్, బీబీఏ, బీఏ(హెచ్ఈపీ) ప్రవేశానికి ఎలాంటి ప్రవేశ పరీక్ష ఉండదని, నేరుగా అర్హులైన అభ్యర్థులు వారికి నచ్చిన కోర్సుల్లో చేరవచ్చని తెలిపారు. ఈ కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకుల బృందం, నాణ్యమైన బోధన, ఉచిత వసతి సదుపాయం, ఆధునిక ల్యాబ్స్, కంప్యూటర్ ల్యాబ్, ఫిజికల్ ఎడ్యుకేషన్ వంటి అనేక ప్రత్యేకతలు ఉన్నాయని వెల్లడించారు. ప్రవేశాలు ఈ నెల 24 నుండి ప్రారంభం కానున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన పురుష అభ్యర్థులు కళాశాలను నేరుగా సంప్రదించి అడ్మిషన్ పొందగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఉపేందర్, పీడీ స్రవంతి, అధ్యాపకులు రేఖ్లనాయక్, నరేశ్, జానయ్య, అరుణజ్యోతి, సురేందర్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ పోలీసు అధికారిగా సిఐ దగ్గు మల్లేష్ యాదవ్



**ప్రజాపక్షం/చిట్యాల:** చిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ దగ్గు మల్లేష్ యాదవ్ విధుల పట్ల అప్రమత్తంగా చాకచాక్యంగా చిట్యాల సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్లు చిట్యాల, మొగుళ్ళపల్లి, రేగొండ, గణపురం ఐదు పోలీస్ స్టేషన్లో విధుల పట్ల బాధ్యత యుతంగా చాణక్యుడిగా చాక చాక్యంగా సమస్యల పట్ల గాని ఐదు పోలీస్ స్టేషన్ల లో విధుల పట్ల నిర్వర్తిస్తున్న తీరు పేకాట స్థావరాలపై దాడులు, గుడుంబా, గంజాయి, గుట్క తదితర మాదకద్రవ్యాలను అరికట్టడంతో పాటు గంజాయి ముకల గుట్టు రట్టు చేస్తు ప్రజలకు హానికరమైన మాదకద్రవ్యాలపై ఉక్కు పాదం మోపుతు కేసులు నమోదు చేస్తున్న చిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ దగ్గు మల్లేష్ యాదవ్ కీలకపాత్ర పోషిస్తున్నారని, బుధవారం హైదరాబాద్ మహానగరంలోని ఓ వేదికపై ఆంటీ నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య చేతుల మీదుగా ఉత్తమ పోలీస్ అధికారిగా ప్రశంస పత్రాన్ని అందుకున్న మన్నారు.

## రైతులను బలిగొంటున్న వడదెబ్బ

**ప్రజాపక్షం/తొర్రూరు :** వడదెబ్బ కారణంగా మహబూబాబాద్ జిల్లాలో ప్రాణలు వదులుతున్న రైతుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. యాసంగిలో సాగు చేసిన వరి, మొక్కజొన్న పంటల దిగుబడులు చేతికి అందివొస్తున్నాయి. ధాన్యం, మొక్కజొన్న నూర్పిడి చేసి విక్రయానికి సిద్ధం చేయడానికి రైతులు కుటుంబ సభ్యులతో కలిసి రేయింబవళ్లు కష్టపడుతున్నారు. దీంతో గత వారం రోజులుగా ఎండ తీవ్రత పెరగడంతో వడదెబ్బకు గురై రైతులు తాము నమ్ముకున్న పంటల వద్ద ప్రాణాలు విడుస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం చెర్లపాలెం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం ఆరబోస్తున్న క్రమంలో వడదెబ్బకు గురై మహిళా రైతు హనుమాండ్ల ప్రేమలత ఇటీవల మరణించింది. ఈ ఘటన మరువక ముందే మంగళవారం నెల్లికుదురు మండలం మదనతుర్తి గ్రామంలో రైతు బిర్రు వెంకన్న తాను పండించిన వరి పంటను నూర్పిడి చేసి ధాన్యాన్ని ఆరబెట్టి నేర్పుతున్న క్రమంలో ధాన్యం రాశి పైనే కుప్పకూలి ప్రాణాలు వదిలాడు. కొద్ది రోజుల వ్యవధిలోనే ఇద్దరు రైతులు వడదెబ్బ కారణంగా మరణించడంతో తీవ్ర విషాదం నెలకొంది.

## సెలవుల్లోనూ రోజుకు 2 గంటలు విద్యకు కేటాయించాలి






**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** విద్యార్థుల పురోగతి, ప్రవర్తన, అభివృద్ధి, విధ్యార్థుల పూర్తి శ్రేయస్సుపై చర్చించడానికి కీలకమైన వేదిక పాఠశాలలోని విధ్యార్థుల తల్లిదండ్రుల సమావేశం అని ధూల్మిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుముల కర్ణాకర్‌రెడ్డి, మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. రేఖ తెలిపారు. బుధవారం ధూల్మిట్ట మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ప్రతినెల నిర్వహిస్తున్న పేరెంట్ టీచర్స్ (పిటిఎం) ఈవిధ్యా సంవత్సరం చివరి సమావేశం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కర్ణాకర్ రెడ్డి, ప్రైమరి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. రేఖల అధ్యక్షతన వేరువేరుగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ... ఈవేసవి సెలవుల్లో విద్యార్థుల తల్లిదండ్రులు విధ్యార్థులను క్రమశిక్షణ మార్గంలో నడిపించాలని కోరారు. ఈ వేసవి సెలవుల్లో రోజులో 2 గంటలు విద్యకు కేటాయించేలా ప్రత్యేక కార్యచరణ రూపొందించినట్లు, ఇందుకుఉపాధ్యాయుల పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థలను మించిన నాన్యమైన విద్య అందించడంలో ధూల్మిట్ట ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ముందుంటారన్నారు. విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా తల్లిదండ్రుల సహకారం అందిచాలని కోరారు. విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులను అందజేశారు. అలాగే ప్రతిభను కనబరిచిన విదార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.

## అభివృద్ధి పనుల పరిశీలన

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జనగామ మున్సిపల్ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను సంబంధిత అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ బుధవారం పరిశీలించారు. దీనిలో భాగంగా సెయింట్ మేరీస్ స్కూల్‌కు వెళ్లే దారిలో రంగప్ప చెరువు నుండి హైధరాబాద్ రోడ్ మీదుగా గార్లకుంటకు వెళ్లే వరద కాలువ నిర్మాణ పనులు త్వరగా పూర్తికావాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అలాగే దయానిలయం సమీపంలో నిర్మిస్తున్న వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ పనులను వేగవంతం చేయాలన్నారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఈ రాజ్‌కుమార్, ఏఈ మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**ప్రజాపక్షం/ తొర్రూరు :** పోషకాహారం తీసుకోవడంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని డీడబ్ల్యూఓ ధనమ్మ అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని వందేమాతరం ఫౌండేషన్‌లో సీడీపీఓ కమలాదేవి అధ్యక్షతన పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భిణీలకు సీమంతం చేశారు. ధనమ్మ మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు ఉన్న రాగిజావా, పల్లిపట్టి, నువ్వులలడ్డు,జొన్నలడ్డు,చిరుధాన్యాలతో లడ్డు, బెల్లంతో తయారు చేసిన పరమాన్నం, పుట్నాలు, వేరుశనగ పల్లీల పొడి, మునగాకు కారం పొడి తదితర పదార్థాలను గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు ఆహారంగా అందివ్వాలని సూచించారు.ఆకుకూరలు, పండ్లు, చిరుధాన్యాలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ ఇందిరా, విజయలక్ష్మి, డిప్యూటీ తహశీల్దార్ నర్సయ్య, వైద్యాధికారి డాక్టర్ జ్వలిత, సూపర్‌వైజర్లు మల్లేశ్వరి, విజయ, శ్రీదేవి, సునీత, గౌసియా, శోభ, నాగమణి, ఆర్‌బీఎస్‌కే రేణుక, చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ వెంకటేశ్, మహిళా సాధికారత కేంద్రం కో ఆర్డినేటర్ మహేశ్వరి, ప్రాజెక్టు పరిధిలోని పోషణ అభియాన్ మల్లేశ్వరి, అశోక్, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, మహిళలు పాల్గొన్నారు.

# రామప్పలో క్షేత్ర స్థాయిలో ఏర్పాట్ల పరిశీలన

**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు మే 14వ తేదీన ములుగు జిల్లా పర్యటన కు వస్తున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన అన్నీ ఏర్పాట్లు పూర్తి చేసి కార్యక్రమం విజయవంతంగా సాగేవిధంగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు.మండలంలోని పాలంపేట గ్రామం లోని రామప్ప ఆలయం, హరిత హోటల్, ఇంటర్ప్రిటేషన్ సెంటర్ లలో జరుగుతున్న పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజధాని హైదరాబాద్ నగరం లో నిర్వహించే ప్రపంచ సుందరీ పోటీలలో పాల్గొనే వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు హైదరాబాద్ నుండి రామప్ప పర్యటనలో భాగంగా రామప్ప దేవాలయం ను సందర్శించనున్న నేపథ్యంలో రామప్ప పరిసర ప్రాంతాన్ని స్వాగత ఆర్చ్, ఆలయంను లైటింగ్ తొ సుందరికరించి, గ్రీనరీ పెంచాలని, స్వాగత ఏర్పాట్లు, కాకతీయ కట్టడాలను ప్రపంచ వ్యాప్తంగా తెలియజేయడానికి విదేశీ పర్యటకులకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని, రాష్ట్రంలో మొదటిసారిగా ప్రపంచ సుందరి పోటీలు నిర్వహిస్తున్న సందర్భంగా ఆయా దేశాల సుందరి మనలను పర్యాటక ప్రాంతాలకు తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, పర్యాటక అభివృద్ధి సంస్థ అధికారులు, పురావస్తు శాఖ అధికారులు, జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, మండల అధికారులు, షో బోట్ ఈవెంట్ ప్రతినిధి, తదితరులు పాల్గొన్నారు.

## డిటిఎఫ్ కమలాపూర్ మండల శాఖ అధ్యక్షుడిగా శ్రీనాథ్

**ప్రజాపక్షం/ కమలాపూర్:**డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ కమలాపూర్ మండల శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక మండల శాఖ అధ్యక్షులు టి. శ్రీనివాస్ అధ్యక్షత న జరిగింది. జిల్లా ఉపాధ్యక్షులు జి. అంజనీ దేవి ఎన్నికల అధికారిగా, జిల్లా ఉపాధ్యక్షులు డి. రమేష్, రాష్ట్ర కౌన్సిలర్ సంజీవ రెడ్డి ఎన్నికలకు వ్యవహరించి ఎన్నికలు నిర్వహించారు. డి టిఎఫ్ కమలాపూర్ మండల శాఖ అధ్యక్షులుగా టి. శ్రీనాథ్, ప్రధాన కార్యదర్శిగా ఎం. సువర్ణ, ఎం. కొమురయ్య, కార్యదర్శులుగా , జిల్లా కౌన్సిలర్ సంజీవ రెడ్డి, రమేష్, సత్యమ్మ, శ్రీనివాస్, చంద్రమోహ న్ రెడ్డి, ఆడిట్ క మిటి కన్వీనర్గా హరీష్లు ఎ న్నికయ్యారు. కాగా వీరి ఎన్నిక పట్ల పలు ఉ పాధ్యాయులు,అధికారులు,ప్రజాప్రతినిధులు, మండల కమిటి సభ్యులకు అభినందనలు తెలిపారు.

## చిరుధాన్యాలతోనే సంపూర్ణ ఆరోగ్యం

**ప్రజాపక్షం/జఫర్‌గఢ్:** చిరుధాన్యాలతోనే సంపూ ర్ణ ఆరోగ్యం లభిస్తుందని సూపర్వైజర్ అనిత అ న్నారు. బుధవారం మండలంలోని ముగ్దుంతం డా, అవుసల్తాండాలోని అంగన్వాడి కేంద్రాలలో సూపర్వైజర్ అనిత ఆధ్వర్యంలో బుధవారం ఉద యం పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలింత స్త్రీ లు, గర్భిణులు ఆహారంలో చిరుదాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలు తీసుకోవడం వల్ల సం పూర్ణ ఆరోగ్యంతో ఉంటారన్నారు.కార్యక్రమంలో స్కూల్ టీచర్, ఏఎన్ఎం, అంగన్వాడి టీచర్లు కళావతి, తల్లులు, కిషోర బాలికలు పాల్గొన్నారు.

## పేదింటి పెళ్లికి తాళిబొట్టు అందజేత



**ప్రజాపక్షం/ బచ్చన్నపేట:** వాస్వి క్ ఫౌండే షన్ ఆ ధ్వర్యంలో పేదిం టి ఆడపిల్ల పెళ్లికి తాళిబొట్టు ను అందజేశారు. మండలంలోని పెద్దపహాడ్ గ్రామానికి చెందిన కొలనుపాక రేణుక, రాములు కూ తురు సృజన వివాహానికి వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్‌నిడిగొండరమేష్‌కుమార్,వైస్‌చైర్మన్ నూకల భాస్కర్‌రెడ్డిలు ఆధ్వర్యంలో పేదింటి పెళ్లికి తాళిబొట్టును అందజేశారు. వారు ఫౌండేషన్ చైర్మన్, వైస్ చైర్మన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రాథమిక పాఠశాలకు కంప్యూటర్ల అందజేత

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని వావిలాల ప్రాథమిక పాఠశాలకు అదే గ్రామానికి చెందిన మ హాత్మ హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు గంటా రవీందర కంప్యూటర్లు అందజేయడంతో బుధవారం ఎంఇఒ పోతుగంటి నర్సయ్య కంప్యూటర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన ఇంగ్లీషు మీడియం విద్యతోపాటు సాంకేతిక విద్యను కూడా అందుబాటులోకి తెచ్చిందని ప్రాథమిక స్థాయి నుండే ప్రతి విద్యార్థి సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలుసుకుని ఉన్నత స్థాయికి ఎదగడంలో పై చదువులు చ దవడానికి ఎంతో దోహదపడుతుందన్నారు. పాఠశాల హెచ్ఎం తండా మల్లయ్య,ఎపిసి చై ర్పర్స న్ , ఉపాధ్యాయులు, ఎస్ఎంసి మాజీ అధ్యక్షుడు లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సమస్య వుంటే నా దృష్టికి తీసుకరండి:పోలీస్ కమిషనర్

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :**వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి శాఖపరమైన, వ్యక్తిగత సమస్య వుంటే తన దృష్టికి తీసుక రావాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సిబ్బందికి సూచించారు. అర్మ్డ్ రిజర్వ్ పోలీస్ సిబ్బందితో వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం కమిషనరేట్ కార్యాలయంలో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఆర్మ్డ్ రిజర్వ్ తో పాటు హోంగార్డ్స్ పాల్గొన్న ఈ సమావేశం లో పోలీస్ కమిషనర్ ముందుగా సిబ్బంది శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు, సిబ్బంది సమస్యల పరిష్కరం కోసం తీసుకోవాల్సిన చర్యలు పై పోలీస్ కమిషనర్ సంబంధిత పరిపాలన విభాగం అధికారులు అడిగి తెలుసుకోవడం తో పాటు త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలని సీపీ అధికారులను అదేశించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ విభాగంలో ఆర్మ్డ్ రిజర్వ్ సిబ్బంది చాలా కీలకమని, మీరందరు కీలకమైన విధులు నిర్వహిస్తున్నారని, కావున వ్యక్తిగత శ్రద్దతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, మీరు నిర్వహించే విధులపై ఫిర్యాదులు రావద్దని, మీకు అప్పగించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని. మీకు ఏదైనా సమస్య వుంటే ముందుగా మీ సంబంధిత అధికారుల దృష్టికి తీసుక వెళ్లాలని, వీలైనంత వరకు సదరు అధికారులు సమస్య పరిష్కరించబడుతాయని. మీ సమస్యలు పరిష్కరించేదుకు సిబ్బందికి అందుబాటులో ఉంటానని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్, ఏ.ఎస్పీ , ఏసీపీలు జితేందర్ రెడ్డి,నాగయ్య, సురేంద్రతో పాటు ఆర్.ఐ పాల్గొన్నారు.

## భూ భారతి దేశానికే దిక్సూచి:కడియం శ్రీహరి

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** భూ భారతి దేశానికే దిక్సూచి అని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో భూ భారతి చట్టం మీద ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ భారతి చట్టంలోని అంశాలలో రైతుల సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. అనంతరం ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 10లక్షల సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారానికి భూ భారతి చట్టం ద్వారా మార్గం సుగమం అయిందన్నారు. జూన్ 2 నుండి ఆన్‌లైన్‌లో భూ భారతి చట్టం రాష్ట్ర వ్యాప్తంగా అమలులోకి రానుందన్నారు. అనంతరం కన్నయపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శం కుస్థాపన చేశారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ , ఆర్డీవో గంగారాం, తహసీల్దార్ ఎండీ మొ సిన్ ముస్తాబా, ఎంపిడిఒ , జిల్లా గ్రంథాలయ సంస్థ చై ర్మన్ , కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడుతదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని పలువురు అన్నారు. మండలంలోని దర్దేపల్లిలోని ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు.ఈ సందర్భంగా మహాత్మ హెల్పింగ్ హ్యాండ్ వ్యవస్థాపకులు గంటా రవీందర్, ఉన్నత పాఠశాల హెచ్ఎం వెంకటేశం, స్కూల్ కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రటరీ ఇమ్మడి అశోక్‌లు హాజరై మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని అలాంటపుడే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎం వి సుధాకర్, ఉపాధ్యాయులు సూర్యప్రకాశ్, వెంకట నర్సయ్య, శ్రీనివాస్, పాపయ్య, ఝాన్సీరాణి, శ్రీనివాసరావు, ఉప్పలయ్య, సోమమల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాలలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం

**ప్రజాపక్షం/చిట్యాల:**మండల కేంద్రం లోని ముఖ్య కూడలిలో బుధవారంబిజెవైఎం ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. బిజెవైఎం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బిజెవైఎం మండల అధ్యక్షుడు మైదం శ్రీకాంత్ మాట్లాడుతూ, దక్షిణ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో ముస్లింలు లేరని తనిఖీ చేసిన తర్వాత ఇస్లామిక్ ఉగ్రవాదులు పర్యాటకుల ఐడి కార్డులు చూసి, ఇంకా నిర్ధారణ కోసం వారి ప్యాంట్ విప్పి చూసి హిందువులని నిర్ధారించుకున్న తర్వాత వాళ్లను కాల్చి చంపేశారని,కానీ సెక్యులరిజం ముసుగులో కొన్ని రాజకీయ పార్టీలు హిందువులను జెండాలు మోసే బానిసలుగానే చూస్తున్నాయని ఇప్పటికైనా హిందువులు మేల్కొని సంఘటితమై ఈ దేశాన్ని ధర్మాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు పైన ఉన్నదని ఆయన అన్నారు.

## బాధిత కుటుంబాలకు ప్రభుత్వ ఉపాధ్యాయుల ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/పాలకుర్తి:**మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మృతి చెందిన అటెండర్ కె రమేష్, అదేవిధంగా మండలంలోని మల్లంపల్లి ఆవాస ప్రాంతం కురుమగూడెం ప్రాథమిక పాఠశాలలో విదులు నిర్వహిస్తున్న జి కరుణదేవి ఇటీవల ఆకస్మికంగా మృతిచెందారు. దీంతో వారి సేవలను గుర్తు చేస్తూ ఎంఈవో, మండల ఉపాధ్యాయ సంఘ బాధ్యుల సహకారంతో ఉపాధ్యాయ, మండల విద్యావనరుల కేంద్ర సిబ్బంది సహకారంతో రూ.1లక్ష 20వేలను ఇరు కుటుంబాలకు బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో పోతుగంటి నర్సయ్య, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు అశోక్, బాబయ్య, శ్రీనివాస్, సూర్యప్రకాశ్, వెంకట నర్సయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల భూ సమస్యలకు భూభారతి పరిష్కారం

### యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్జెల రమేష్

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం రైతుల భూ సమస్యలకు పరిష్కార మార్గం చూపుతుందని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్జెల రమేష్ అన్నారు. బుధవారం భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లో మీడియాతో మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న భూమి సమస్యలకు కొత్త ఆర్ఓఆర్ చట్టం ఒక మైలురాయిగా నిలుస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం భూ చట్టాలలో మార్పులు తెచ్చి రైతుల భూమి హక్కులపై భరోసా కల్పిస్తుందేందుకు ఈ చట్టం రూపకల్పన చేసిందన్నారు. అందులో భాగంగా భూభారతి చట్టంపై హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సారథ్యంలో అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. బుధవారం కొహెడ మండలంలో సదస్సు నిర్వహించగా నేడు అక్కన్నపేట, హుస్నాబాద్ ఈనెల 28న భీమదేవరపల్లి, ఎల్కతుర్తి 29న సైదాపూర్, చిగురుమామిడి మండలాల్లో కొత్త ఆర్ఓఆర్ భూభారతి చట్టంపై అవగాహన సదస్సులు జరుగుతాయన్నారు. రైతులు పెద్ద సంఖ్యలో సదస్సులలో పాల్గొని కొత్త ఆర్ఓఆర్ చట్టం ద్వారా జరిగే ప్రయోజనాలు తెలుసుకోవాలన్నారు.

## ఉగ్రదాడి మృతులకు కొవ్వొత్తులు వెలిగించి నివాళి

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** జమ్ము కాశ్మీర్ అనంత నాగ్ జిల్లా పహల్గాంలోని బైసరన్ లోయలో ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో మృతిచెందిన వారికి కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. బుధవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లో బిజెపి మండల అధ్యక్షుడు శ్రీరామోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాకు ర్యాలీగా చేరుకుని కొవ్వొత్తులతో నివాళులర్పించారు. అనంతరం తీవ్రవాదుల దిష్టిబొమ్మ దహనం చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమాయక పర్యాటకులపై ఉగ్రవాదులు దాడిచేసి చంపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దొంగల కొంరయ్య, దుర్గాసింగ్, కరుణాకర్, ముంజల నారాయణ, ఊసకోయిల కిషన్, మూల రాము, బిక్షపతి, గుండేటి శ్రీధర్, దొంగల వేణు, మేకల రాజు, బొజ్జపురి పృథ్వీరాజ్, సుంచు రాంబాబు, కంకల సదానందం, సిద్ధమల్ల రమేష్, రాణాప్రతాప్, బైరి సదానందం, చిదురాల రమేష్, లక్కిరెడ్డి మల్లారెడ్డి, జ్ఞానేశ్వర్, ముద్దసాని వీరన్న, గద్ద రాజేందర్, మాదుగుల అజిత్, అలుగు భాస్కర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్ది కృష్ణమూర్తిని కలిసిన జంగా రాఘవరెడ్డి

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** హైదరాబాద్ నుండి మహబూబాబాద్ జిల్లాకు ఆయిల్ ఫామ్ తోటల తనిఖీలలో భాగంగా మార్గమధ్యలో ఉన్న మండల కేంద్రంలోని చౌరస్తా ప్రాంగణంలో పీఏసీఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తిగౌడ్‌ను తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి కలిశారు. మండలంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఏన్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కెటిఆర్‌ఎస్‌ను కలిసిన బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** వరంగల్‌లో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ ఏర్పాటు పనుల పర్యవేక్షణలో భాగంగా బుధవారం ఓరుగల్లుకు విచ్చేసిన మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావును మండలంలోని పెద్దమడూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ జిల్లా ముఖ్య నాయకులు, వ్యాపారవేత్త బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు.

## బిఆర్ఎస్ ఆవిర్భావ సభ

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** ఈనెల 27న నిర్వహించే బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు తీగల దయాకర్‌గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని ధర్మపురం, కామారెడ్డిగూడెం గ్రామాలలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు దేవరాజు, నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు ఆరోగ్య సేవలు వినియోగించుకోవాలి



ప్రజాపక్షం/నిజాంపేట్:అలిమ్ కో సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగులైనటువంటి విద్యార్థులకు ముందస్తుగా క్యాంపు ను నిర్వహించి తరువాత వివిధ రకాల పరికరాలను అందజేస్తుంది. అందులో భాగంగా నిజాంపేట మండలానికి సంబంధించిన దివ్యాంగుల విద్యార్థులకు కొన్ని వివిధ రకాల పరికరాలు రావడం జరిగింది. ఈ పరికరాలను మండల విద్యాధికారి ఎంఇఒ యాదగిరి గారి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేయడం జరిగింది. అదే విధంగా విద్యార్థులకు ఫిజియోథెరపీ సేవలను కూడా ఉపయోగించుకోవాలని మండల విద్యాధికారి తెలపడం జరిగింది. ఇలాంటి సేవలను అనుదినం అందిస్తున్న ఇంక్లూజు ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్‌లు అందజేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో నరేష్, రాజయ్య పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి



ప్రజాపక్షం/పాపన్నపేట;ఒంటిపై పెట్రోల్ పోసుకొని గాయాలతో చికిత్స పొందుతూ ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కొడుపాక గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. ఎఎస్ఐ సంగన్న కథనం ప్రకారం ...గ్రామానికి చెందిన అవుసుల శ్రీకాంత్ (24) స్వర్ణకారుడుగా పని చేస్తు కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈ నెల 21న రాత్రి ఇంట్లో భార్య, తల్లికి మధ్య సంసార విషయంలో చిన్నపాటి గొడవ చోటు చేసుకుంది. ఇద్దరిని ఏమి అనలేక మనస్తాపం చెందిన శ్రీకాంత్ వంటింట్లోకి వెళ్లి అక్కడ ఉన్న పెట్రోల్‌ను ఒంటిపై పోసుకొని నిప్పంటించుకున్నాడు. వెంటనే గమనించిన కుటుంబీకులు చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించి అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం హైద్రాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతుడి భార్య లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినటుఎస్ఐ తెలిపారు.

## అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు

### కొండాపూర్ తహసీల్దార్ బి. అశోక్

ప్రజాపక్షం/కొండాపూర్ :అర్హులందరికి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని కొండాపూర్ తహసీల్దార్ బి. అశోక్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని మహమ్మదాపూర్ లో రేషన్ కార్డు దరఖాస్తులను పరిశీలించారు. రేషన్ కార్డులేని నిరుపేదలను గుర్తించి త్వరలో రేషన్ కార్డులను అందజేస్తామని గ్రామస్తులకు దరఖాస్తుదారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రజిత గ్రామస్థులు పాల్గొన్నారు.

## మల్లవ్వ మంచి భోజనం పెట్టింది:మంత్రి పొన్నం ప్రభాకర్



ప్రజాపక్షం/కొహెడ:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన రేషన్ బియ్యంతో మల్లవ్వ మంచి భోజనం పెట్టిందని రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం సిద్దిపేట జిల్లా, కొహెడ మండల కేంద్రంలోని సన్న బియ్యం లబ్ధిదారుల ఇండ్లల్లో భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని రేషన్ కార్డు దారులందరికి సన్నబియ్యం ఇవ్వాలని ఉగాది నాడు పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిందన్నారు. పెద కుటుంబానికి చెందిన మల్లవ్వకు రెకుల షెడ్డు ఉండడంతో మంత్రి స్పందించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నట్లున్న మంత్రి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలందరికి మంచి చేయాలనే సదుద్దేశంతో ప్రజా సంక్షేమ పథకాలు తీసుకచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మానుచౌదరి, పలుశాఖల అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు ప్రక్రియ వెంటనే వేగవంతం చేయాలి

### మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోల్ల శశిధర్ రెడ్డి

ప్రజాపక్షం/పాపన్నపేట:మెదక్ జిల్లా వ్యాప్తంగా గ్రామాలలో దాదాపుగా 80 శాతం వరకు వరి కోతలు పూర్తి అయినప్పటికీ, ఆయా గ్రామాల్లో ఐకెపి, సొసైటీ ద్వారా గాని, వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, నామమాత్రంగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, అధికారులు చేతులు దులుపుకుంటున్నారన్నారు. బార్దాన్, హమాలీలు సమస్యను అదే విధంగా విని వెంటనే లారీలను ఏర్పాటు చేసే విధంగా జిల్లా కలెక్టర్ ఆయా శాఖ అధికారులను ఆదేశించవలసిందిగా జిల్లా కలెక్టర్‌ని డిమాండ్ చేశారు. అదే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు మండల స్థాయి అధికారులు వాళ్లకి సంబంధించినటువంటి ప్రతి గ్రామాన్ని సందర్శించి ఏ మేరకు ఎంత మేరకు వరి కోతలు జరిగిపోయినవి మరి జరిగినటువంటి వారి కోతలను ఏ విధంగా ఆయా గ్రామాల్లో ప్రతి ఐకెపి ద్వారా గాని పిఏసిఎస్ ద్వారా గాని వెంటనే కొనుగోలు ప్రారంభించే దిశగా, వారు సమన్వయ చేసుకోవాల్సిందిగా ఈ విషయమై జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించవలసిందిగా డిమాండ్ చేశారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభ



ప్రజాపక్షం/కొమురవెల్లి:ఈనెల వరంగల్‌లో నిర్వహించే బిఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభను జయప్రదం చేయాలని, విద్యార్థి యువజన విభాగం పెద్ద ఎత్తున తరలి రావాలని కొమురవెల్లి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సూచన మేరకు వరంగల్ ఎల్కతుర్తి ఎక్స్ రోడ్డులో నిర్వహించే సభకి విద్యార్థి యువజన విభాగం భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల పాలన తెలంగాణ రాష్ట్రానికి శాపంగా మారిందని, కాంగ్రెస్ వైఫల్యాలు తెలంగాణ ప్రజలకు అర్థమయ్యాయన్నారు.పెండింగ్‌లో ఉన్న ఫీ రియంబర్స్మెంట్, గురుకుల పాఠశాలల్లో చనిపోయిన విద్యార్థులకు 50 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని, యువ వికాసం కింద విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డ్ అందజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కొంద శ్రీధర్, రవి, వెంకటేష్, విరాట్ బాబు, మహేందర్, లింగంపల్లి అజయ్ కుమార్, మాక్యల రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



ప్రజాపక్షం/కౌడిపల్లి:మండల పరిధిలో తిమ్మాపూర్ గ్రామానికి చెందిన తునికి లతకు ప్రభుత్వం నుంచి 20,500 రూపాయల చెక్కులు కౌడిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సారా రామా గౌడ్ మండల సీనియర్ నాయకులు కిషోర్ గౌడ్ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రామా గౌడ్ మాట్లాడుతూ, పెద ప్రజలకు ఆరోగ్య విషయంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునిత రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆమె సహకారంతో అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కిషోర్ గౌడ్, నాయకులు అంజా గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గొల్లపల్లి అంగన్వాడీ కేంద్రంలో వార్షికోత్సవాలు



ప్రజాపక్షం/ కొండాపూర్ :కొండాపూర్ మండల పరిధిలోని గొల్లపల్లి అంగన్వాడీ కేంద్రంలో వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లో చదువుకునే విద్యార్థులను చదువుతో పాటు ఆటపాటలతో ఉత్సాహపరచడానికి వార్షిక ఉత్సావాలు ఎంతో దోహదపడతాయని అంగన్వాడి టీచర్ అరుణ అన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన చిన్నారులకు ప్రశంస పత్రాలను అందజేశారు. చిన్నారులకు గ్రాడ్యుయేషన్ ను ధరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ అరుణతో పాటు ఆయా అనిత చిన్నారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసిన చట్టరీత్య కఠిన చర్యలు

### మల్టీ జోన్ -2 ఐజిపి పి.సత్యనారాయణ



ప్రజాపక్షం/ సంగారెడ్డిప్రతినిధి: మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసినా పోస్ట్ లు పెట్టినా చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని మల్టీజోన్ 2 ఐజిపి పి సత్యనారాయణ తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ నందు ఐజి మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా జిన్నారం గ్రామంలో శివారులో నిర్మాణంలో ఉన్న శివాలయం ముందు ఉన్న శివుని విగ్రహం ధ్వంసం అయిన విషయమై నిన్న తేది 22.04.2025 నాడు సాయంత్రం జిన్నారం మండలంలో జరిగిన సంఘటనలపై జిల్లా ఉన్నత అధికారులచే దర్యాప్తు చేయించగా విచారణ అనంతరం తెలిసినది ఏమనగా తేది 19.04.2025 నాటి సాయంత్రం జిన్నారం మండలంలో జరిగిన సంఘటనలపై జిల్లా ఉన్నత అధికారులచే దర్యాప్తు చేయించగా విచారణ అనంతరం తెలిసినది ఏమనగా తేది 19.04.2025 నాటిసాయంత్రం 5.24 గంటల సమయంలో కొన్ని కోతులు వచ్చి శివుని విగ్రహం గుట్టపై నుండి క్రిందకి తోసివేయడంతో క్రిందపడిన శివుని విగ్రహం ధ్వంసం చేసినట్లు విచారణలో తెలిసింది. వివరాలోనికి వెళితే నిన్న మంగళవారంనాడు సాయంత్రం గేమ్స్ ఆడుకొని శివాలయం వైపు నుండి వస్తున్న మదర్సా విద్యార్థులను చూసిన కొందరు.స్థానికులు వారిని ప్రశ్నించిన అనంతరం శివాలయం వద్ద ధ్వంసమైన శివుని విగ్రహాన్ని చూసి మదర్సా విద్యార్థులే ఈ పని చేసినట్లుగా బావించి పూర్తి వాస్తవాలను తెలుసుకోకుండా కొంత మంది వ్యక్తులు పెద్ద సంఖ్యలో వెళ్లి మాదర్సా లో ఆస్తి నష్టం చేయడం జరిగింది. వాస్తవాలను తెలుసుకోకుండా తప్పుడు ప్రచారాలు చేసి ప్రజలను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేస్తూ ప్రజాశాంతికి భంగం కలిగిస్తే సహించేది లేదని అట్టి వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గతంలో జిల్లాలో ఇలాంటి సంఘటనలు జరిగాయని గత 6 నెలల క్రితం సదాశివపేటలో ఓ గుడిలో ఆవులు ధ్వంసం చేస్తే ఇదే విధంగా తప్పుడు ప్రచారం చేయడం జరిగిందని విచారణలో వాస్తవాలు రాబట్టి సమస్యకు పరిష్కారం చూపడం జరిగిందన్నారు. జిల్లా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ప్రజలందరూ మత సామరస్యం కలిగి ఉండాలని శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు. ఎవ్వరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని ఇలాంటి సంఘటనలు ఎదురైనప్పుడు సమీప పోలీసు స్టేషన్‌లో సమాచారం అందించాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసినా సోషల్ మీడియాలో పోస్ట్‌లు పెట్టినా చట్టరీత్యా కఠిన చర్యలు ఉంటాయని ఐజి హెచ్చరించారు. అట్టి సంఘటనలో అనవసర రూమర్స్ ప్రచారం చేసి ప్రజా శాంతికి విఘాతం కలిగించిన వారిని కఠినంగా శిక్షించడం జరుగుతుందని అన్నారు. ఈ సమస్యనుజటిలం కాకుండా త్వరితగతిన స్పందించిన సంగారెడ్డిజిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, వికారాబాద్ ఎస్పీ నారాయణ రెడ్డి, సంగారెడ్డి జిల్లా అధికారులను సిబ్బందిని ఐజి అభినందించారు. ఈ ప్రెస్ మీట్ నందు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ వికారాబాద్ ఎస్పీ నారాయణ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల ప్రతిభ

డియర్ ఫ్యూచర్ మీ హస్తలిఖిత లేఖలో

75వ స్థానం సాధించిన విద్యార్థులు



**ప్రజాపక్షం / ఆర్మూర్ :** యునైటెడ్ స్కూల్స్ ఆర్గనైజేషన్ జాతీయ స్థాయిలో నిర్వహించిన ప్రతిభా పోటీల్లో జక్రాన్‌పల్లి మండలం, బాలానగర్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు మాగేమ్ వరుణ్ 5వ తరగతి, జెండాడే సామ్రాట్ 7వ తరగతి, డియ ర్ ఫ్యూచర్ మీ హస్తలిఖిత లేఖ రాసే ప్రచారంలోపాల్గొని, దేశ వ్యాప్తంగా ఎంపికైన టాప్ 75 మందిలో స్థానం పొందారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. సుసమంజసా విద్యార్థులను అభినందిస్తూ సర్టిఫికెట్‌లు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సునిత, రేవతి, శ్రీనివాస్, విఠల్, నర్సయ్య, వి ద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని తమ పిల్లల విజయాన్ని ఆనందంతో గర్వంగా ఆస్వాదించారు.

## వన్‌టైం ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి

విలేకరుల సమావేశంలో

వినయ్ రెడ్డి వ్యాఖ్యలు



**ప్రజాపక్షం / ఆర్మూర్ :** మునిసిపల్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జి వినయ్ కుమార్ రెడ్డి ఆయన స్వగృహంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆర్మూర్ నియోజకవర్గానికి అవసరమైన నిధుల కోసం ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావును రిక్వెస్టు చేసి నిదులు తెప్పించానని ఆయన స్పష్టం చేశారు. ఆర్మూర్ మునిసిపల్‌కు కాంగ్రెస్ హయాంలో కొత్త ఛైర్మన్ ఏర్పడినప్పుడు ఆ పాలకవర్గాన్ని ముఖ్యమంత్రి వద్దకు తీసుకెళ్ళి యుఎఫ్ఐడిసి ఫండ్ ఇవ్వాల్సిందిగా రిక్వెస్ట్ చేసిన ముఖ్యమంత్రి స్పందించి ఈ నిదులు ఇచ్చాడని స్పష్టం చేశారు. అదేవిధంగా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకు కూడా 3040 సార్లు కలిశానని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ఆర్మూర్‌కు చేసిందేమి లేదని బట్టకాల్చి మంది మీద పారవేయడమే తప్ప వేరే పనిలేదని, ఆయన ఎమ్మెల్యేగా పోటీచేసేటప్పుడు అఫిడవిట్‌లో ఇద్దరు పిల్లలు ఉన్నారని నమోదు చేసిండు, కానీ అతనికి ఉన్నది ముగ్గురు పిల్లలు. అబద్దాలు చెప్పి అందలమెక్కిన రాకేష్ రెడ్డికి నమ్మిన వారిని మోసం చేయడంలో ఆయన దిట్ట అని ఆయన ఎద్దేవా చేశారు. ఖబడ్దార్ రాకేష్ రెడ్డి అభివృద్ధిలో పోటీ పడు, అబద్దాలతో కాదు అని ఆయన వార్నింగ్ ఇచ్చారు. కార్యక్రమంలో ఏఎంసి ఛైర్మన్ సాయిబాబా గౌడ్, మునిసిపల్ వైస్ ఛైర్మన్ మున్ను, కాంగ్రెస్ నాయకులు పండిత్ పవన్, కొంతం మురళి తదితరులున్నారు.

## ప్రతీ ఒక్కరూ సద్భావనతో ధర్మ మార్గంలో నడవాలి

పిట్ల కృష్ణ మహారాజ్



**ప్రజాపక్షం/ఎడపల్లి:** సమాజంలో ప్రతీ ఒక్కరూ సత్ప్రవర్తన కలిగి ఉండి సద్భావనతో ధర్మ మార్గంలో నడుచుకోవాలని మల్లారం లింగేశ్వర గుట్ట ఆశ్రమ పీఠాధిపతి పిట్ల కృష్ణ మహారాజ్ పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో శ్రీ హనుమత్ సమేత ఆత్మ లింగేశ్వర శివాలయ 13వ వార్షికోత్సవాన్ని గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్లారం లింగేశ్వర గుట్ట ఆశ్రమ పీఠాధిపతి పిట్ల కృష్ణ మహారాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఉదయం నుంచి ఆలయంలో రుద్రాభిషేకం నిర్వహించి 216 కలశాలతో ఆలయ శిఖరానికి కుంభాభిషేకం నిర్వహించామని తెలిపారు. అదేవిధంగా ఆలయ ప్రాంగణంలో యజ్ఞం నిర్వహించి మహిళలతో సామూహిక కుంకుమార్చన నిర్వహించామని అన్నారు. ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తన కలిగి ఉండి స్త్రీల పట్ల గౌరవంతో మెదులుతూ భక్తీ భావనలు అలవర్చుకొని ధర్మ మార్గంలో నడుచుకోవాలని సూచించారు. ఒకరి పట్ల మరోకరికి సద్భావన కలిగి ఉంటే ప్రతీ ఒక్కరికీ మేలు కలుగుతుందని, దీని వల్ల ప్రజలంతా సుఖ సంతోషాలతో ఫరడవిల్లుతారని అన్నారు. నేటి కాలంలో భక్తి భావనలు పెంపొందించుకోవాలని, హిందూ సంస్కృతిని కాపాడుకునేందుకు పుణ్యక్షేత్రాల సందర్శన అతి ముఖ్యమన్నారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు భారీగా పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులు

రాష్ట్రస్థాయి ర్యాంకు

సాధించిన అంగోత్ జ్యోతి



**ప్రజాపక్షం/బాన్సువాడ :** బాన్సువాడ మండలంలోని కొత్తబాది ఆదర్శ పాఠశాల జూనియర్ కాలేజీ విద్యార్థులు ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో బైపిసిలో 992 మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించడం పట్ల పాఠశాల ప్రిన్సిపల్ కమల్ కిషోర్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని అభినందించారు. ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు క్రమబద్ధమైన బోధన అందించడంతోపాటు ఉపాధ్యాయుల కృషితోపాటు విద్యార్థుల శ్రమవల్ల ఇంటర్మీడియట్ ఫలితాల్లో 71 శాతం ఫలితాలు రావడంతో పలువురు విద్యార్థులను అభినందించారు. ఎంపిసిలో నేనావత్ మీనాక్షి 957, సిఇసి ఎం జ్యోతి 950, మార్కులతో పాటు 900కు పైగా మార్కులు సాధించిన 15 మంది విద్యార్థులు తమ ప్రతిభను కనబరచడంతో ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. ఆదర్శ పాఠశాలలో ఉచిత విద్య అందించడంతో పాటు విద్యార్థులకు మౌలిక సదుపాయాలతో కార్పొరేట్ పాఠశాలకు దీటుగా విద్యార్థులు రాణించడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆదర్శ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు.

**అందరి కృషి వల్లే ఇంటర్మీడియట్ ఫలితాలు**

ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రుల సమన్వయంతో ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఆశించిన ఫలితాలు రావడంతో మాపై మరింత బాధ్యత పెరిగిందని ప్రిన్సిపల్ కమల్ కిషోర్ అన్నారు. విద్యార్తులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరయినట్లయితే విద్యార్తులు ఉన్నత చదువులు చదివేందుకు ఇంటర్మీడియట్ విద్యఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

## మహనీయుల జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి

ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యులు



**ప్రజాపక్షం/ఎడపల్లి:** 30న ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించే మహనీయుల జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎడపల్లి మండల అంబేద్కర్ దళిత సేవ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలో బుధవారం ఉత్సవ కార్యక్రమ వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు బోధన్ డివిజన్ సంయుక్త కార్యదర్శి శ్రావణ్ కుమార్, మండల అంబేద్కర్ దళిత సేవ సంఘం అధ్యక్షుడు సూర్యాకాంత్ వాగ్మరేలు స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిభా పూలే, జగ్జీవన్ రాం జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ బోధన్ డివిజన్ కన్వీనర్ నీరడి ఈశ్వర్ అధ్యక్షతన నిర్వహించే ఈ కార్యక్రమానికి దళిత సేన రాష్ట్ర అధ్యక్షులు జెబి రాజు, గాలి వినోద్ కుమార్, ప్రసన్న హరికృష్ణ తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు. అలాగే నర్సిరోడ్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ ఉంటుందన్నారు. ఈ నెల 30న సాయంత్రం 4గంటలకు నిర్వహించే జయంతి ఉత్సవాలకు దళిత గిరిజన బీసీ సోదరీ సోదరులు హాజరుక ఆవాలని కోరారు. ఈ సమావేశంలో దళిత సేవ సంఘం నాయకులు ప్రముఖ సీనియర్ న్యాయవాది కన్వీనర్ నీరడి ఈశ్వర్, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు సింగాడే పొండు, సలహాదారుదు కొండ్ర వెంకటి, కో కన్వీనర్ నీరడి రవి, భీమ్ రావు, సురేందర్, మండల అధ్యక్షులు సాయిలు, మచ్కూరి గంగాధర్, జగ్గరి మోహన్, ప్రదీప్, గౌతమ్, నగేష్, రాహుల్, పరిషిత్, వాగ్మరే సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు.

## జాన్కంపేట్‌లో చోరీ..



**ప్రజాపక్షం/ఎడపల్లి:** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని జాన్కంపేట్‌లో భారీగా చోరి జరిగింది. ఈ సంఘటన బుధవారం ఉదయం వెలుగు చూ సింది. వివరాల్లోకి వెళ్లితే.. పారపల్లి శంకర్ అనే వ్యక్తి కుటుంబ సమేతంగా ఇంట్లో నిద్రిస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి చోరికి పాల్పడ్డారు. పడక గదిలో ఉన్న బీరువాలోని మూడున్నర తులాల బంగారంతో పాటు ఆరు బయట నిద్రిస్తున్న బాధితుని భార్య మెడలో నుంచి రెండు తు లాల పుస్తెల తాడు, ఐదు వేల నగదును ఎత్తుకెళ్లారు. ఈ చోరి సమయంలో అలికిడి కావడంతో బాధితుని కొడుకు లేసి దుండగున్నీ వెం బడించడంతో పారిపోయాడు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ఈ మేరకు క్లూస్ టీమ్ సంఘటన స్థలానికి చేరుకొని ఆనవాళ్లు, వేలి ముద్రలు సేకరించారు. ఈ చోరి ఘటనలో మొత్తం ఐదున్నర లక్షల సొత్తు చోరికి గురైందని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. ఎండ కాలం ఆరు బయట నిద్రించేవాళ్లు అప్రమత్తంగా ఉండాలని, విలువైన నగలు, బంగారంతో బయట పడుకోకూడదని ఈ సందర్భంగా ఎస్సై వంశీ కృష్ణా రెడ్డి సూచించారు.

## ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమై.. మైనర్‌ను పెళ్లి చేసుకున్న యువకునిపై ఫిర్యాదు

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ యువకుడికి ఓ మైనర్ బాలిక పరిచయమైంది. అది కాస్త ప్రేమగా మారింది. ఇద్దరు మధ్య ప్రేమ చిగురించడంతో ఆ మైనర్ బాలికను యువకుడు తీసుకెళ్లిపోయాడు. జిల్లాలు వేర్వేరు కావడంతో ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీనికి సంబంధించిన బాధితురాలి తండ్రి తెలిపిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఇన్‌స్టాగ్రామ్‌లో ఏర్పడ్డ పరిచయం ప్రేమగా మారింది. అదికాస్త ఇంట్లో చెప్పకుండా యువకుడితో వెళ్లే వరకు వచ్చింది. ఈ ఘటన ఎడపల్లి మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేట జిల్లా నాగపురి గ్రామానికి చెందిన మాంగోల్ నరేష్ అనే యువకుడు(32) ఎలక్ట్రిషియన్ పనులు చేస్తుంటాడు. ఈ క్రమంలో నరేష్ ఇన్‌స్టాగ్రామ్‌లో నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలికతో పరిచయం ఏర్పడింది. పరిచయం కాస్త ప్రేమగా మారింది. ఇద్దరు ఇన్‌స్టాగ్రామ్‌లోనూ, ఫోన్‌లోనూ ఛాటింగ్ చేసుకోవడం, తరచూ మాట్లాడుకోవడం జరిగేది. తనకు విద్యుత్ శాఖలో ఉన్నత స్థానంలో ఉద్యోగం ఉందని నమ్మబలికి ఈ నేపథ్యంలో తనను పెళ్లి చేసుకోవాలని చెప్పాడని, అయితే ఆ బాలిక అడ్డు చెప్పడంతో బలవంతంగా 2023 నవంబర్ నెలలో నరేష్ తన కూతురును జాన్కంపేట్ శివారులోని లక్ష్మీ నరసింహా స్వామి ఆలయంలో పెళ్లి చేసుకొని తన ఇంటికి తీసుకెళ్లాడని తెలిపారు. ఈ క్రమంలో ఆ మైనర్ బాలికపై శారీరకంగా, మానసికంగా బాధించాడని, అలాగే బాలిక వద్ద గల నాలుగు తులాల బంగారం, రూ.20వేల నగదు నరేష్ తీసుకున్నాడని తెలిపారు. ఈ క్రమంలో రెండున్నర నెలల తరువాత తన కూతురు ఇంటికి చేరుకొందని, అయితే ప్రెగ్నెన్సీ టెస్ట్‌లో పాజిటివ్ రావడంతో ఆమెను నరేష్ వద్దకు పంపారు. అయితే ఆ బాలికతో న్యూడ్ వీడియోల్లో నటించమని నరేష్ ఒత్తిడి తీసుకురావడంతో ఒప్పుకొని తన కూతురును కొట్టడం ప్రారంభించాడని, దీంతో 2024 అక్టోబర్ నెలలో ఇంటికి తిరిగి వచ్చిందని తెలిపారు. ఈ మేరకు ఇటీవల ఓ మగ బిడ్డకు జన్మనిచ్చిందని, అయితే నరేష్ తిరిగి వస్తాడని చూసిన వారికి నిరాశ ఎదురు కావడంతో తాము మోసపోయామని గ్రహించి ఎడపల్లి పోలీసులకు నరేష్‌పై ఫిర్యాదు చేశారు.

## విద్యార్థులకు ఉచితంగా ఏకరూప దుస్తుల పంపిణీ

ఆ గ్రామానికి తండ్రితో ఉన్న అనుబంధం

తనయుడు కొనసాగించడం అభినందనీయం



**ప్రజాపక్షం/ఆర్మూర్ :** మండలంలోని పల్లె (హరిపూర్) ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కీర్తి శేషులు రుక్మారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు హైదరాబాద్‌లో స్థిరపడ్డ రియల్ ఎస్టేట్ వ్యాపారి నారాయణ రెడ్డి సహకారంతో ఉచితంగా ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ మేరకు బుధవారం ప్రాథమిక పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తుల చేతుల మీదుగా విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ విద్యార్తులు బాగా చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవడం ద్వారా కన్న తల్లిదండ్రులతో పాటు గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. పల్లె గ్రామానికి దాత నారాయణ రెడ్డి చేస్తున్న సేవలు మరిచిపోలేనివని వారి తండ్రికి తమ గ్రామానికి ఉన్న అనుబంధాన్ని ఇలా కొనసాగించడం గొప్ప విషయమని వారు కొనియాడారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు గంగారాం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సురక్షితమైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యను బోధించడం జరుగుతుందన్నారు. బడి ఈడు వయసు కలిగిన వారిని బడిలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ బడులకు అందించే సౌకర్యాలను వసతులను విద్యార్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు రమేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామ్‌సన్, విడిసి అధ్యక్షుడు రవి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొంపల్లి సుధాకర్, బిట్లా సుమన్, రాగం నరష్, పూజారి శ్రీనివాస్, ఆది సంతోష్, రవి, గ్రామ సంఘం మహిళా అధ్యక్షురాలు అనిత, మహిళా సంఘం సభ్యులు లాస్య, అలేఖ్య, శ్రీలత, రాజా గంగు తదితరులు పాల్గొన్నారు.

## 6277 మంది ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ

### జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** జిల్లాలో మొత్తం ఇప్పటివరకు 6277 మంది ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు క్రమబద్ధీకరణకు రుసుము చెల్లించారని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 44 వేల 602 ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు వచ్చాయని, ఇందులో ఆమోదం పొందిన దరఖాస్తుదారులు 6277 మంది రిజిస్ట్రేషన్ రుసుమును చెల్లించి తమ దరఖాస్తులను క్రమబద్ధీకరించుకున్నారని తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎక్కువ మొత్తంలో రుసుములు చెల్లించిన వారిలో ఐదుగురిని ఎంపిక చేసి సంబంధిత అధికారులతో కలిసి రేపు మధ్యాహ్నం 3 గంటలకి కలెక్టరేట్‌లో సన్మానించ నిర్ణయించామని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/దిలావర్పూర్ :** వేసవికాలం వడదెబ్బ తగలకుండా ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కమ్యూనిటీ ఆరోగ్య అధికారి రాజేశ్వర్ సూచించారు.బుధవారం దిలావర్పూర్ తండా సమీపంలోని వ్యవసాయ క్షేత్రంలో మండుటెండలో పనిచేస్తున్న వ్యవసాయ కూలీలకు వడదెబ్బ నుండి కపాడుకోవడానికి తీసుకోవలసిన జాగ్రత్తలను, వారి ద్రావణం ఆవశ్యకత వివరించారు. వడదెబ్బకు గురి అయితే వెంటనే చల్లని ప్రదేశంలో బాధితుడిని పడుకొబెట్టి గాలి తగిలేట్లు జాగ్రత్త వహించాలని,హూఆర్ఎస్ ద్రావణాన్ని తాగిస్తూ ఉండాలని అన్నారు. వెంటనే 108 అంబులెన్స్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎండలో పని చేస్తున్నప్పుడు తలకు రుమాలు కట్టుకొని, మీరు ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు. అనంతరం రైతులకు ఓఆర్ఎస్ పోట్లాలను పంపిణీ చేశారు.

## చాలా బాధాకరం

### ఉగ్రవాద దాడిని ఖండించిన బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎంబడి.చంద్రశేఖర్



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** నిన్న కాశ్మీర్ పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి అమాయక ప్రజల ప్రాణాలు తీయడం చాలా బాధకరం అని నిర్మల్ జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎంబడి చంద్రశేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేస్తూ అమాయక ప్రజల ప్రాణాలు పొట్టనపెట్టుకున్న ఉగ్రవాదులను నడ్డి రోడ్డుపై ఉరి తీయాలని అన్నారు. కాల్పుల్లో మరణించిన వారికి సంతానం తెలుపుతూ వారు కుటుంబాలకు సానుభూతి వ్యక్తం చేశారు.

## చదువుతో పాటు మానవత్వ విలువలు పెంచుకోవాలి

### ఎస్సై శ్రావణి



**ప్రజాపక్షం/ఖానాపూర్ :** విద్యార్థులు చదువుతో పాటు మానవత్వ విలువలు పెంచుకోవాలని, అందుకు తల్లిదండ్రులు, టీచర్లు కృషి చేయాలని ఖానాపూర్ ఎస్ఐ శ్రావణి అన్నారు. ఖానాపూర్ మండలం మస్కాపూర్ హైస్కూల్‌లో బుధవారం జరిగిన కార్యక్రమంలో పాల్గొని ఆమె మాట్లాడారు. బాల్య దశనుండే పిల్లలు ఒక ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో కృషి చేస్తే భవిష్యత్తులో సమాజంలో ఉన్నత స్థానాల్లో నిలుస్తారని వెల్లడించారు. ఒక ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు పాఠశాల భద్రత కోసం 15 సిసి కెమెరాలు ఏర్పాటు చేసి విద్యను అందిస్తున్న ప్రధానోపాధ్యాయులు, టీచర్లను అభినందిస్తున్నానని ప్రశంసించారు. ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు మాట్లాడుతూ సెలవుల్లో ఇంటివద్ద పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు కనిపెట్టి ఉండాలని, సాధ్యమైనంత వరకు సెల్‌ఫోన్‌లకు పిల్లలను దూరంగా ఉంచాలని కోరారు. అంతకు ముందు 6 నుండి 9 తరగతుల 11 సెక్షన్లలో మార్కులు ఎక్కువ సాధించిన 11 మంది విద్యార్థుల తల్లిదండ్రులకు ఎస్ఐ శాలువ కప్పి సాన్మానించారు. పాఠశాల పూర్వ విద్యార్థి గొర్ల సాయిప్రసాద్ వారం క్రితం యాక్సిడెంట్‌కు గురై ఆసుపత్రి చికిత్స పొందుతున్నందున ఆయన ఖర్చుల కోసం విద్యార్థులు జమ చేసిన 11వేల రూపాయలను విద్యార్థుల తరుపున ప్రధానోపాధ్యాయులకు అంజేశారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులకు అభినందించారు. తర్వాత సిసి కెమెరాల పనితీరును 4 గురు కమిటీ టీచర్లకు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్‌రావు, కుర్ర శేఖర్, వెన్నం అంజయ్య, జాడి శ్రీనివాస్, తొంటి శంకర్, షేక్ ఇమ్రాన్, దీప్తి, సయ్యద్ ఫరాజ్ అహ్మద్, కిషన్ ప్రసాద్, విజయ్, షఫీ,రవి, చందన, లక్ష్మణ్‌రావు స్వప్న, గంగాధర్, రమేష్, సృజన, ఝన్సీరాణి పాల్గొన్నారు.

## బిసి కులాల ఐక్యవేదిక జిల్లా కార్యవర్గ ఎన్నిక



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** బుధవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల సంఘ భవనంలో నిర్మల్ జిల్లా బీసీ కులాల సంఘాల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఎంసీ లింగన్న అధ్యక్షత వహించారు. జిల్లా కేంద్రంలో మహాత్మ జ్యోతిబా, పూలే, సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలను ప్రతిష్టించడం, నిర్మల్ జిల్లా కేంద్రంలో బీసీ భవన్ కొరకు స్థల సేకరణ,భవన నిర్మాణం, బీసీ కులస్తులకు ఆర్థిక సామాజిక రాజకీయ రంగాలలో అభివృద్ధి కోసం కృషి చేయడానికి ఏర్పాటు చేసినట్లు ఎంసీ లింగన్న తెలిపారు.అనంతరం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షుడుగా అనుముల భాస్కర్,కార్యనిర్వాహన అధ్యక్షుడుగా మనోజ్ యాదవ్,కోశాధికారిగా గంగాధర్,అదనపు కార్యదర్శిగా యాటకారి సాయన్న, ఉపాధ్యక్షుడిగా నిమ్మ గణేష్, సముద్రాల వెంకటి, కొండాపురం ప్రభాకర్,పిండి శ్రీనివాస్, ఎం.రాజేశ్వర్, కార్యదర్శులుగా మారుగొండ నరేందర్, సుంకరి సాయి, అకోజీ కిషన్, గణేష్, రమేష్, న్యాయ సలహాదారులుగా దోమకొండ రాజశేఖర్, అర్చన, రమణ గౌడ్, మీడియా కార్యదర్శిగా పూసాల పోశెట్టి, సంయుక్త కార్యదర్శిగా నరసయ్య,రాజేందర్ గౌడ్, సిరికొండ శ్రీనివాస్, ప్రచార కార్యదర్శులుగా రాసం శ్రీధర్, కోటగిరి శ్రీధర్, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారులుగా గంద్రత్ ఈశ్వర్, అప్పల గణేష్ చక్రవర్తి, సత్యనారాయణ గౌడ్, రావుల రామ్మాథ్, పూదరి నరహరి, డాక్టర్ సుభాష్, అయ్యన్న గారి రాజేందర్, అయ్యన్న గారి భూమయ్య, చిలుక రమణ, ఎంబడి రాజేశ్వర్, ఆకుల సుదర్శన్, పున్నం నారాయణ గౌడ్ లను నియమించినట్లు వారు తెలిపారు. అనంతరం ఎన్నికైన సభ్యులను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా బిజెపి ప్రభుత్వం



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా బిజెపి పార్టీ మోడీ ప్రభత్వం ముందుకు వెళుతుందని ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు.బుధవారం నిర్మల్ పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా సెమినార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యాక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ను అడుగడుగున అవమానించిన కాంగ్రెస్ పార్టీ వారి జయంతి ఉత్సవాలను పండుగల నిర్వహించాలంటూ ఆదేశించడం హాస్యాస్పదమని అన్నారు.శ్యాంప్రసాద్ ముఖర్జీ, పండిత్ దీన్ దయాల్ ఆలోచన విధానాన్ని బలపరిచిన అంబేద్కర్ కు చరిత్రలో సముచిత స్థానం కల్పించడమే లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం పంచతీర్థాలను ఏర్పాటు చేసిందనానరు. వారి ఆశయాలకు అనుగుణంగా మహిళా రిజర్వేషన్లు, ఆర్టికల్ 370 రద్దు, దళిత గిరిజన బిడ్డలకు రాష్ట్రపతి పదవులు దక్కేలా చేసిందన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విషయంలో కాంగ్రెస్ పార్టీ తీరు చంపినోడే సంతాప సభ పెట్టినట్లు ఉందని విమర్శించారు. భారత ఇవ్వకంపడా ఎన్నికల్లో ఓడించి అడుగడుగున అవమానించి చివరకు పార్తివ దేహాన్ని ఢీల్లీలో కరణం చేయనివ్వని చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు లక్ష్మీ నరసయ్య, రావుల రామ్మాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు రాచకొండ సాగర్, అలివేలు మంగ, జిల్లా కన్వీనర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటకులపై ఉగ్రదాడి పిరికిపంద చర్య

### భూక్యా జాన్సన్ నాయక్



**ప్రజాపక్షం/ఖానాపూర్ :** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో నిన్న జరిగిన ఉగ్రవాద దాడిని పిరికిపంద చర్య అని బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజక వర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ అన్నారు. ప్రాణం విలువ తెలియని కిరాతక హంతకుల దుష్ట చర్యలను సమస్త సమాజం ఖండించాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదులు ఎక్కడో దాక్కొని అమాయకులైనటువంటి ప్రజలపైతుపాకీ తూటాలతో దాడి చేయడం నీతిమాలిన చర్య అని విరుచకబడ్డారు. మానవత్వం ఉన్న వారెవరు ఇలాంటి చర్యలు చేపట్టరని తెలిపారు. ఇలాంటి ఉగ్రమూఖలను తప్పకుండా తుదముటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉగ్రదాడిలో మరణించిన వారికి తన ప్రగాఢ సంతాపాన్ని వారి కుటుంబాలకు సానుభూతిని తెలియజేశారు. క్షతగాత్రులకి ఉన్నత స్థాయి వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అందరు కోలుకోవాలని ఆకాంక్షించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ధరిత్రి దినోత్సవం



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మల్ లో ధరిత్రి దినోత్సవాన్ని జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ధరితిని కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. భూమి పుట్టుక, వాతావరణ మార్పులు,భూతాపం,గ్రీన్ హౌస్ ప్రభావం, ధరిత్రి దినోత్సవం ఆవశ్యకతను గురించి వివరించారు. చెట్లు నాటాలని అవి మన మనుగడను కాపాడుతాయని వక్తలు అభిప్రాయపడ్డారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.సుధాకర్ మాట్లాడుతూ చెట్లను నాటాలని,నరకరాదని,ప్లాస్టిక్ వాడకాల్ని తగ్గించాలని ప్లాస్టిక్ కవర్లను తిరిగి ఉపయోగించడానికి కిరాణా షాపులలో ఇవ్వవచ్చని తెలియజేశారు.వాడి పడేసిన ప్లాస్టిక్ కవర్లను అలాగే బయట పారేయకుండా వాటన్నింటిని ఒక ప్లాస్టిక్ బాటిల్ లో కూర్చి పడేయటం ద్వారా తక్కువ స్థలాన్ని ఆక్రమిస్తాయని తెలియజేశారు.ధరిత్రి దినోత్సవం సందర్భంగా జాతీయ సేవా పథకం జిల్లా సమన్వయకర్త అర్చన కళాశాలలో విత్తన బ్యాంకును ఏర్పాటు చేశారు.మీరు ఇంట్లో తిని పడవేసే విత్తనాలను ఎండబెట్టి విత్తన బ్యాంకులో జమ చేయాలని మామిడి, అల్లనేరేడు, బొప్పాయి, సీతాఫలం, చింత, వేప మొదలైన విత్తనాలను సేకరించి విత్తన బంతులను తయారుచేసి, అడవులను పెంచవచ్చని తెలియజేశారు.పర్యావరణ ప్రేమికులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవచ్చని విత్తనాలను ఎండబెట్టి కళాశాలలోని విత్తన బ్యాంకులో జమ చేయవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్, ఎం.సుధాకర్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ యు.గంగాధర్, ఎన్ఎస్ఎస్ జిల్లా సమన్వయకర్త జి.అర్చన, జాకీర్ హుస్సేన్, సూర్య సాగర్, నాక్ సమన్వయకర్త డాక్టర్.టి.శ్రీనివాస్, హేమలత, ఐక్యుఏసి సమన్వయకర్త జి.సు భాష్, కెరియర్ గైడన్స్ సమన్వయకర్త కే.రమేష్, హేమలత, శ్రీహరి, డాక్టర్ రజిత, ఉమేష్, ఆఫ్రిన్, రహమాన్, దీవెన అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భూభారతిపై అవగాహన



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** మన్మధ్ గ్రామంలో భూభారతి, కార్యక్రమంపై ఎమ్మార్వో మోతిరామ్ అవగాహన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు రాష్ట్ర ప్రభత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూభారతి చట్టం ద్వారా ప్రజల భూసంబంధిత సమస్యలు ఇక భవిష్యత్తులో తలెత్తకుండా ఉంటాయని పేర్కొన్నారు. భూమి రిజిస్ట్రేషన్ అనంతరం లబ్ధిదారుడి పట్టా పాస్ బుక్ లో భూ మ్యాపింగ్ నమోదువుతుందని తదితర సమాచారం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మౌనిక పంచాయతీ సెక్రెటరీ నాయకులు భోజ రెడ్డి శంకర్ గౌడ్ గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.